మావోయిస్టు నేత నరహరి లొంగుబాటు

- భార్యతో సహా లొంగిపోయిన వైనం
- ఇద్దరికీ పునరావాస ప్యాకేజీ వర్తింపు
- వెల్లడించిన రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: మావోయిస్టు పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. దశాబ్దాలుగా అజ్ఞాతంలో ఉంటూ పార్టీలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్న కేంద్ర కమిటీ సభ్యుడు పసునూరి నరహరి అలియాస్ విశ్వనాథ్, ఆయన భార్య, స్టేట్ కమిటీ మెంబర్ మెడారి ధనమ్మ అలియాస్ లత మంగళ వారం తెలంగాణ పోలీసుల ఎదుట స్వచ్ఛందంగా లొంగి పోయారు. వారిని హైదరాబాద్‌లోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈసందర్భంగా ప్రభుత్వం తరపున ప్రకటించిన పునరావాస ప్యాకేజీ కింద నరహరికి రూ. 25 లక్షలు, ఆయన భార్య ధనమ్మకు రూ. 20 లక్షల చెక్కులను డీజీపీ అందజేశారు. అనంతరం డీజీపీ మాట్లాడుతూ నరహరి లొంగుబాటుతో మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలిందన్నారు. పసునూరి నరహరి స్వస్థలం హనుమకొండ జిల్లా సోమిడి అని, డిగ్రీ చదువుతున్న సమయంలో మావోయిస్టు ఉద్యమంలోకి వెళ్లిపోయారని డీజీపీ తెలిపారు. మావోయిస్టు పార్టీలో చేరిన తర్వాత ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా కుంట దళంలో ప్రస్థానాన్ని ప్రారంభించిన నరహరి, గోపన్న దళం, రామన్న స్క్వాడ్‌లలో దండకారణ్యంలో చురుగ్గా పనిచేశారని వెల్లడించారు.

దక్షిణ మధ్య రైల్వే

మమ్మల్ని అనుసరించండి @SCRailwayIndia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల యొక్క వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

టెండరు ప్రకటన నెం.& తేది: ఎస్‌సిఆర్-బిజడ్‌ఎ-ఎస్ఎన్‌టి-ఇ07-ఓటి-26-27 తేది:25.05.2026

PUB/309

భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు దిగువ సంతకందారుచే దిగువ పని కొరకు తేది: 17.06.2026న 15.30 గం.ల వరకు ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.01 టెండరు ప్రకటన నెం. & తేది: ఎస్‌సిఆర్-బిజడ్‌ఎ-ఎస్ఎన్‌టి-ఇ07-ఓటి-26-27, తేది: 25.05.2026. **పని పేరు:** (1) కెవిఆర్: సి/డబ్ల్యు ప్రతిపాదిత కొత్త స్టేషన్ భవనములో ఎస్&టి పనులు (2) జివిఎన్: ఎడిఇఎన్/ఆర్‌జెవై సబ్ డివిజన్ పరిధిలో జివిఎన్ వద్ద 1.0 లక్షల లీటర్ల ఆర్‌సిసి ట్యాంక్ ఏర్పాటు చేయుట ద్వారా నీటి సరఫరా విధానం మెరుగుపర్చుట. (3) జివిఎన్ & పిఏపి: ఎడిఇఎన్/ఆర్‌జెవై సబ్ డివిజన్ పరిధిలో సర్క్యులేటింగ్ ఏరియాలో పార్కింగ్ షెడ్లకు సి/డబ్ల్యు మెరుగుపర్చుటలో సిగ్నలింగ్ పనులు. (4) గోదావరి పుష్కరాలు: కొవ్వూరు స్టేషన్ వద్ద 2027 ఏర్పాట్లు: గోదావరి స్టేషన్ వద్ద ప్లాట్‌ఫారం ఉపరితలాలు (పిఎఫ్ నెం.లు 1, 2, 3 నకు మెరుగుపర్చుట మరియు నీటి సరఫరా / నిల్వ విధానం పెంపుద్వారా సి/డబ్ల్యు లో సిగ్నలింగ్ పనులు మరియు ఏర్పాట్లు: సర్క్యులేటింగ్ ఏరియా, ప్లాట్‌ఫారం ఉపరితలం (పిఎఫ్ నెం.లు 1 & 2) ను మెరుగుపర్చుట మరియు పుష్కరాల కారణంగా అధికారులు, సూపర్‌వైజర్లు మరియు సిబ్బంది యొక్క ఏర్పాట్లను మెరుగుపర్చుట. (5) ఆర్‌జెవై వద్ద స్టేషన్ యొక్క మరొక వైపున కొత్త ప్లాట్‌ఫారం (పిఎఫ్ నెం.6) అభివృద్ధి చేయుట మరియు పుష్కరాలు నిర్వహిస్తున్న స్టేషన్లు (జివిఎన్, కెవిఆర్ & ఆర్‌జెవై) యొక్క పరిధిలో లెవల్ క్రాసింగ్‌లు, ఆర్‌యుబి లు మరియు ఎల్‌హెచ్‌ఎస్ ల యొక్క రోడ్డు ఉపరితలాలను మెరుగుపర్చుట. (6) జివిఎన్: గోదావరి స్టేషన్ వద్ద 6 మీటర్ల వెడల్పుతో రెండవ ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయుట. (7) కెవిఆర్: కొవ్వూరు స్టేషన్ వద్ద 6 మీటర్ల వెడల్పుతో రెండవ ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయుట. (8) గోదావరి పుష్కరాలు - 2027: కొవ్వూరు, గోదావరి మరియు రాజమండ్రి స్టేషన్ల వద్ద నిర్వహణ ఏరియా, మరుగుదొడ్లు, వాటరింగ్ ఏర్పాట్ల కొరకు శాశ్వత మరియు తాత్కాలిక ఏర్పాట్లు. (9) ఎడిఇఎన్ / ఇఇ సబ్ డివిజన్‌లో స్టీల్ గర్డర్ బ్రిడ్జి నెం. 13 ఎగువ (3×12.20) & 13 దిగువ (3×12.20 మీ.) కొరకు పిఎస్‌సి స్లాబ్ (పోస్ట్ టెన్షన్) తో పునఃస్థాపన ప్రతిపాదన. (10) ఎస్ఎస్ఇ/డబ్ల్యు/బిపిపి సెక్షన్‌లో ఓపెన్ కట్ విధానం ద్వారా ఆర్‌సిసి బాక్స్‌లతో ప్రస్తుతమున్న బ్రిడ్జి నెం. 682 ఎగువ & దిగువ యొక్క సి/డబ్ల్యు పునర్ నిర్మాణములో ఎస్&టి పనులు మరియు (11) నర్సాపూర్ స్టేషన్ వద్ద కి.మీ. 28/9-29/0 వద్ద ఇరువైపులా ర్యాంప్‌తో ఫుట్ ఓవర్ బ్రిడ్జి (ఎఫ్ఓబి) 3మీ.ల వెడల్పుతో నిర్మాణం. (12) బివిఎం-ఎకెపి స్టేషన్ల మధ్య సత్యనారాయణపురం వద్ద కి.మీ.743/5-7 రెస్ పాసింగ్ లొకేషన్ వద్ద పరిమిత ఎత్తు సబ్‌వే (1×6.0 మీ.×0.25మీ.) యొక్క నిర్మాణ ప్రతిపాదన (13) టిహెచ్‌వై-డివిడి స్టేషన్ల మధ్య లంకెలపాలెం వద్ద కి.మీ. 755/5-7 రెస్ పాసింగ్ లొకేషన్‌వద్ద పరిమిత ఎత్తు సబ్‌వే (1×6.0మీ.×0.25మీ.) యొక్క నిర్మాణ ప్రతిపాదన. (14) ఆర్‌జెవై: బిజడ్‌ఎ మరియు ఆర్‌జెవై డిపోల కొరకు రెండు టవర్ కార్ షెడ్ల యొక్క నిర్మాణం మరియు (15) బిజడ్‌ఎ మరియు ఆర్‌జెవై డిపోల కొరకు బిజడ్‌ఎ రెండు టవర్ కార్ షెడ్లు. **టెండరు విలువ (₹):** 3,12,16,712.80 పై., **ఇఎండి (₹):** 6,24,300.00 పై., ఆన్‌లైన్ లేదా బిడ్ సెక్యూరిటీ ద్వారా మాత్రమే **సిటిబి (₹):** లేవు, **పూర్తి చేయు కాలం:** 9 నెలలు.

క్ర.సం.02 టెండరు ప్రకటన నెం. & తేది: ఎస్‌సిఆర్-బిజడ్‌ఎ-ఎస్ఎన్‌టి-ఇ08-ఓటి-26-27, తేది: 25.05.2026. **పని పేరు:** విజయవాడ డివిజన్: సిగ్నల్ మరియు టెలికాం విభాగం: దిగువ వాటికి సంబంధించి ఎస్&టి పనులు (1) బిజడ్‌ఎ - విఎస్‌కెపి సెక్షన్ - గుణదల స్టేషన్ యార్డు వద్ద కి.మీ. 434/20-22 వద్ద ఎల్‌సి నెం. 316 స్థానంలో ఆర్‌ఓబి యొక్క నిర్మాణ ప్రతిపాదన. (2) కెఐ-బిజడ్‌ఎ సెక్షన్ - కొండపల్లి - రాయనపాడు స్టేషన్ల మధ్య కి.మీ. 573/17-19 వద్ద ఎల్‌సి నెం. 147 స్థానంలో ఆర్‌ఓబి యొక్క నిర్మాణ ప్రతిపాదన. (3) బిజడ్‌ఎ - కెఐ సెక్షన్ - రాయనపాడు స్టేషన్ యార్డు వద్ద కి.మీ. 575/9-11 వద్ద ఎల్‌సి నెం. 148 స్థానంలో ఆర్‌ఓబి యొక్క నిర్మాణ ప్రతిపాదన. (4) బిజడ్‌ఎ-విఎస్‌కెపి సెక్షన్: కడియం స్టేషన్ యార్డు వద్ద కి.మీ. 589/12-14 వద్ద ఎల్‌సి నెం. 404 స్థానంలో ఆర్‌ఓబి యొక్క నిర్మాణ ప్రతిపాదన. (5) బిజడ్‌ఎ-విఎస్‌కెపి సెక్షన్: కడియం-ద్వారపూడి స్టేషన్ల మధ్య కి.మీ. 593/32-34 వద్ద ఎల్‌సి నెం. 407 స్థానంలో ఆర్‌ఓబి యొక్క నిర్మాణ ప్రతిపాదన. (6) బిజడ్‌ఎ-విఎస్‌కెపి సెక్షన్ - ద్వారపూడి స్టేషన్ యార్డు వద్ద కి.మీ. 597/17-19 వద్ద ఎల్‌సి నెం. 409 స్థానంలో ఆర్‌ఓబి యొక్క నిర్మాణ ప్రతిపాదన. (7) బిజడ్‌ఎ-విఎస్‌కెపి సెక్షన్: అనపర్తి - బిక్కవోలు స్టేషన్ల మధ్య కి.మీ. 605/9-11 వద్ద ఎల్‌సి నెం. 415 స్థానంలో ఆర్‌ఓబి యొక్క నిర్మాణ ప్రతిపాదన. (8) బిజడ్‌ఎ - విఎస్‌కెపి సెక్షన్ - దెందులూరు - భీమడోలు స్టేషన్ల మధ్య కి.మీ. 501/22-24 వద్ద ఎల్‌సి నెం. 355 స్థానంలో ఆర్‌ఓబి యొక్క నిర్మాణ ప్రతిపాదన. (9) బిజడ్‌ఎ - విఎస్‌కెపి సెక్షన్ - పూళ్ల స్టేషన్ యార్డు వద్ద కి.మీ. 514/8-10 వద్ద ఎల్‌సి నెం. 363బి స్థానంలో ఆర్‌ఓబి యొక్క నిర్మాణ ప్రతిపాదన. (10) బిజడ్‌ఎ-విఎస్‌కెపి సెక్షన్ - నవాబ్‌పాలెం స్టేషన్ యార్డు వద్ద కి.మీ. 544/03-05 వద్ద ఎల్‌సి నెం. 378 స్థానంలో ఆర్‌ఓబి యొక్క నిర్మాణ ప్రతిపాదన. (11) నిడమానూరు మరియు ఉప్పులూరు స్టేషన్ల మధ్య కి.మీ. 15/4-5 వద్ద ఎల్‌సి 16 స్థానంలో ఆర్‌ఓబి యొక్క నిర్మాణ ప్రతిపాదన. (12) పెద అవుటపల్లి - తేలప్రోలు స్టేషన్ల మధ్య కి.మీ. 458/32-34 వద్ద ఎల్‌సి 328ఎ స్థానంలో ఆర్‌ఓబి యొక్క నిర్మాణ ప్రతిపాదన. (13) పెద అవుటపల్లి స్టేషన్ యార్డు వద్ద కి.మీ.452/31-33 వద్ద ఎల్‌సి 324 స్థానంలో ఆర్‌ఓబి యొక్క నిర్మాణ ప్రతిపాదన. (14) మేడపాడు స్టేషన్ యార్డు వద్ద కి.మీ. 619/20-22 వద్ద ఎల్‌సి 422 స్థానంలో ఆర్‌ఓబి యొక్క నిర్మాణ ప్రతిపాదన. (15) రావికంపాడు స్టేషన్ యార్డు వద్ద కి.మీ. 658/18-20 వద్ద ఎల్‌సి 439 స్థానంలో ఆర్‌ఓబి యొక్క నిర్మాణ ప్రతిపాదన. (16) సామర్లకోట జంక్షన్ స్టేషన్ యార్డు వద్ద కి.మీ.629/00-02 వద్ద ఎల్‌సి నెం.426 స్థానంలో ఆర్‌ఓబి యొక్క నిర్మాణ ప్రతిపాదన. **టెండరు విలువ (₹):** 8,08,81,612.80 పైసలు **ఇఎండి (₹):** 16,17,600.00, ఆన్‌లైన్ లేదా బిడ్ సెక్యూరిటీ ద్వారా మాత్రమే **సిటిబి (₹):** లేవు, **పూర్తి చేయు కాలం:** 18 నెలలు.

ముగింపు తేది మరియు సమయం: తేది: 17.06.2026, 15:30 గం.లు.

1. టెండరు షరతులు / పూర్తిగా పనిపేరు, పై పనుల కొరకు ఇదే స్వభావం, అర్హతా ప్రాతిపదిక మొదలగు వంటి ఇతర వివరాలు "www.ireps.gov.in" వద్ద వెబ్‌సైట్‌లో ప్రచురించబడిన టెండరు డాక్యుమెంట్లలో లభిస్తాయి.
2. ఏదేని టెండరు కొరకు ఏవేని మార్పులు/సవరణ గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ "www.ireps.gov.in" దర్శించవలసిందిగా భావి టెండరుదారులకు సలహా ఇవ్వబడుచున్నది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎస్&టి)
విజయవాడ.

A375

తదుపరి టెండరు షరతులు/వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు దయచేసి వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.

పక్కా ప్రణాళికతో పచ్చదనం!

- 2.5 కోట్ల సీడ్ బాల్స్ తయారీకి అటవీశాఖ ముమ్మర కసరత్తు
- మొక్క నుంచి చెట్టుగా ఎదిగే వరకు ట్రాకింగ్
- నేడు మంగళగిరి అరణ్యారామంలో డ్రోన్ ద్వారా ప్రయోగం

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో పక్కా ప్రణాళికతో పచ్చదనం నింపేందుకు అటవీశాఖ ముమ్మర కసరత్తు చేస్తోంది. అటవీశాఖ మంత్రి, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మార్గదర్శకంలో కోట్లది మొక్కలను పెంచేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ప్రస్తుతం ఉన్న 30 శాతం గ్రీనరిని 2030 నాటికి 37 శాతంకు, 2047 నాటికి 50 శాతంకు పెంచాలని ఇప్పటికే లక్ష్యాలను నిర్దేశించుకున్నారు.దానికోసం 32,483 చదరపు కిలోమీటర్ల మేర మొక్కలను పెంచాల్సి ఉంది. అందుకోసం విద్యశాఖ, ఉద్యాన శాఖ, రైల్వే, రోడ్లు, భవనాలశాఖ, పంచాయతీ రాజ్, పట్టణాభివృద్ధిశాఖ, పరిశ్రమలశాఖ....ఇలా 13 డిపార్ట్మెంట్‌లను భాగస్వామ్యం చేయాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అటవీశాఖాధికారులకు సూచించారు.

2.5 కోట్ల సీడ్ బాల్స్ సిద్ధం..

రానున్న వర్షాకాలంలో కోట్లాది విత్తనాలను చల్లేందుకు అటవీశాఖ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. అందులో భాగంగా 2.5 కోట్ల సీడ్ బాల్స్‌ను సిద్ధం చేయాలని ఇప్పటికే క్షేత్రస్థాయి సిబ్బందికి లక్ష్యాలను నిర్దేశించింది. ఇప్పటికే సీడ్ బాల్స్ తయారీని ప్రారంభించారు. విత్తనాలు చల్లటం నుంచి మొక్కలు నాటడం, అవి చెట్లుగా ఎదిగేవరకు మానిటరింగ్ చేసేందుకు ఆరు దశలుగా ట్రాకింగ్, మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటికే మొక్కలు నాటేందుకు మీ పరిధిలో ఎన్ని హెక్టారుల భూమి ఉంది...అక్కడ మొక్కలు పెరిగేందుకు అవకాశం ఉందా....అనే సమాచారాన్ని ఇప్పటికే తెప్పించుకున్నారు. శాటిలైట్ ద్వారా ఆయ భూములను ఇప్పటికే జీఐఎస్ ట్రాకింగ్ తీసుకున్నారు. ఎందుకంటే అటవీశాఖ నర్సరీల్లోనే ఇప్పటికే 5.5 కోట్ల మొక్కలను పెంచుతున్నారు. వర్షాలు పడిన తర్వాత ఆయా విభాగాలకు అందించనున్నారు. అటవీశాఖ కేవలం మొక్కలను మాత్రమే పంపిణీ చేస్తుంది. వాటిని నాటి, సంరక్షించే బాధ్యత ఆయా విభాగాలే చూడాల్సి ఉంటుంది.

నేడు మంగళగిరి అరణ్యవనంలో డ్రోన్ ద్వారా ప్రయోగం

సీడ్ బాల్స్ తయారీ, వాటిని సిబ్బంది చేత నాటించడం, డ్రోన్ ద్వారా కొండ ప్రాంతంలో ప్రయోగాత్మకంగా చల్లించేకార్యక్రమాన్ని బుధవారం అటవీశాఖ చేపడుతుంది. మంగళగిరిలోని అరణ్యారామం ఇందుకు వేదిక కానుంది. అటవీశాఖ పీసీసీఎఫ్ డాక్టర్ చలపతిరావు ఉదయం 7 గంటలకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.

మెగా డీఎస్సీ-2025పై దుష్ప్రచారం చేస్తే క్రిమినల్ కేసులు

- పాఠశాల విద్యాశాఖ తీవ్ర హెచ్చరిక

అమరావతి, ఆంధ్రప్రభ: 'మెగా డీఎస్సీ-2025' ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 15941 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ పై దుష్ప్రచారం చేస్తే క్రిమినల్ చర్యలు తప్పవని పాఠశాల విద్యాశాఖ హెచ్చరించింది. ఈ ప్రక్రియ రికార్డు సమయంలో, పూర్తి నిబద్ధతతో విజయవంతంగా పూర్తి చేశామని వెల్లడించింది. ఈ నియామకాలన్నింటినీ అత్యంత పారదర్శకంగా, అత్యాధునిక సాంకేతిక ఆధారిత విధానంలో, చట్టబద్ధమైన నిబంధనలకు లోబడి పూర్తి చేసినట్లు తెలిపింది.ఈ నియామక ప్రక్రియ ప్రతి దశలోనూ పారదర్శకత చర్యలు, డిజిటల్ భద్రతా వ్యవస్థలు, ఫిర్యాదుల పరిష్కార విధానాలు, జిల్లా స్థాయి ధృవీకరణ వ్యవస్థలను పటిష్టంగా అమలు చేయడం జరిగిందనీ వివరించింది. అయితే, కొన్ని వార్తాపత్రికలు, సోషల్ మీడియా వేదికలు మరియు కొందరు వ్యక్తులు కావాలనే మెగా డీఎస్సీ-2025పై నిరాధారమైన, తప్పుదారి పట్టించే ప్రచారాన్ని సాగిస్తున్నారు. ప్రభుత్వ నోటిఫైడ్ రిజర్వేషన్ విధానాలను, ముఖ్యంగా హారిజాంటల్ రిజర్వేషన్ అమలు తీరును కనీసం అర్థం చేసుకోకుండా అక్రమ ఎంపికలు జరిగాయంటూ ఆధారాలు లేకుండా అసత్య ఆరోపణలు గుప్పిస్తున్నారు. దీనిపై తప్పుడు ప్రచారం చేసిన సదరు మీడియా సంస్థలు, సోషల్ మీడియా వేదికలు ఇతర బాధ్యులకు పరువు నష్టం నోటీసులు జారీ చేయనున్నట్లు విద్యాశాఖ స్పష్టం చేసింది.

భోగాపురం విమానాశ్రయంలో ఇకపై అత్యవసర సేవలు

అమరావతి, ఆంధ్రప్రభ: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయాణికులకు, విమాన రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్ అత్యవసర సేవల నిర్వహణ చట్టం కింద భోగాపురం విమానాశ్రయ కార్యకలాపాలు, గ్రౌండ్ హ్యాండ్లింగ్ ను అత్యవసర సేవలు గా ప్రకటిస్తూ ప్రభుత్వం మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని స్పష్టం చేసింది.

నేపథ్యం, అవశ్యకత :

ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానంలో జీఎంఆర్ గ్రూప్ ఈ ప్రతిష్టాత్మక విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తోంది. ఇటీవల కాలంలో జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లిమిటెడ్ సీఈఓ, ఏపీ విమానాశ్రయ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఏడీసీఎల్) మేనేజింగ్ డైరెక్టర్ ప్రభుత్వానికి పంపిన నివేదికల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. విమానాశ్రయాలు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి, ప్రజల భద్రతకు అత్యవసర సేవల రవాణాకు కీలక కేంద్రాలని, అక్కడ సేవలు నిలిచిపోతే ప్రజల భద్రతకు ముప్పు వాటిల్లుతుందని ప్రభుత్వానికి వివరించారు. ప్రయాణికుల రవాణా, కార్గో (సరుకు రవాణా) సేవలు, విమానాల సురక్షిత కదలికలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడటం. ప్రాంతీయ అనుసంధానాన్ని పెంపొందించడం, పర్యాటక అభివృద్ధి, ఉద్యోగ అవకాశాల పెంపు,సమతుల్య ప్రాంతీయ వృద్ధి. అత్యవసర సమయాల్లో విమానాశ్రయ సేవలు నిరంతరాయంగా కొనసాగేలా చట్టపరమైన రక్షణ కల్పించనున్నారు.

భూపాలపల్లిలో గాలివాన బీభత్సం

ఉమ్మడి వరంగల్, ఆంధ్రప్రభ బ్యూరో: ఉమ్మడి వరంగల్ జిల్లా భూపాలపల్లి జిల్లాలో మంగళవారం గాలివాన బీభత్సం సృష్టించింది. సాయంత్రం వేళ భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల, మలహర్ మండలాల్లో కురిసిన అకాలవర్షానికి, గాలివానకు ధాన్యం కుప్పలు తడిసి ముద్దయ్యాయి. రహదారుల వెంట పెద్ద..పెద్ద చెట్లు కూలి వాహన రాకపోలకు అంతరాయం ఏర్పడింది. రేగొండ మండలం లింగాల గ్రామానికి చెందిన తిప్పారపు నాగరాజు (34) పొలం నుంచి ఇంటికొస్తుండగా, పిడుగుప డటంతో అక్కడికక్కడే మృతిచెందారు. చిట్యాల పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న చెట్టు విరిగిపడటంతో కారునుజ్జు నుజ్జు అయింది. కొన్నిచోట్ల రేకుల ఇండ్లు, పెంకుటిళ్లు, గుడిసెలు గాలివానకు దెబ్బతిన్నాయి.

లిక్కర్‌స్కాం కేసులో.. ఈడీ విచారణకు చెవిరెడ్డి భార్య,కుమారులు

సుమారు 4 గంటల పాటు ప్రశ్నించిన అధికారులు

అమరావతి, ఆంధ్రప్రభ: మద్యం కుంభకోణం కేసులో నిందితుడైన వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి సతీమణి, కుమారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరయ్యారు. లిక్కర్ స్కాం కేసులో పెద్ద మొత్తంలో మనీలాండరింగ్, హవాలా మార్గాల ద్వారా భారీగా నిధులు చేతులు మారాయనే ఆరోపణలపై దృష్టి సారించిన ఈడీ చెవిరెడ్డి భార్య, ఇద్దరు కుమారులకు ఇప్పటికే నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో వీరు మంగళవారం ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. దీంతో చెవిరెడ్డి సతీమణి లక్ష్మీకాంతమ్మ, కుమారులు మోహిత్ రెడ్డి, హర్షిత్ రెడ్డిలను అధికారులు సుమారు నాలుగు గంటలపాటు ప్రశ్నించారు. మద్యం ముడుపులతో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆస్తులు కూడబెట్టినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. ఈ కేసులో ఏ38గా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన కుమారుడు ఏ39గా మోహిత్ రెడ్డి నిందితులుగా ఉన్నారు. ఈ క్రమంలో రూ.63.72 కోట్ల విలువైన ఆస్తులను చెవిరెడ్డి కుటుంబ సభ్యుల పేరిట రిజిస్టర్ చేయించినట్లు గుర్తించిన ఈడీ.. ఆయా అంశాలపై ప్రశ్నించినట్లు తెలుస్తోంది. 2021 నుండి 2023 వరకు రూ.63 కోట్ల ఆస్తులు కొనుగోలు చేయగా.. రికార్డుల్లో మాత్రం రూ.8.85 కోట్లు మాత్రమే చూపించినట్లు ఇప్పటికే సిట్ తన దర్యాప్తులో తేల్చింది. అయితే కెవీఎస్ ఇన్‌ఫ్రా డబ్బులు రూటింగ్ చేసినట్లు వచ్చిన ఆరోపణలపై చెవిరెడ్డి భార్య, కుమారులను ఈడీ ప్రశ్నించింది. 2019 నుండి 2024 మధ్య జరిగిన లావాదేవీలపై ఆరా తీసింది. మద్యం వ్యాపారాలు, లైసెన్సుల కేటాయింపుల వ్యవహారంలో చెవిరెడ్డి భార్య పేరిట భారీ ఎత్తున అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు ఈడీ ప్రాథమిక విచారణలో గుర్తించినట్లు సమాచారం.

అన్ని వివరాలు అందచేశాం

చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

లిక్కర్ స్కాం కేసులో విచారణ అనంతరం ఈడీ అధికారులు అడిగిన అన్ని ఆస్తుల వివరాలనూ అందజేశామని చెవిరెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డి తెలిపారు. పూర్తి స్థాయిలో విచారణకు సహకరిస్తున్నామని, ఇప్పటి వరకు తాము సంపాదించిన ఆస్తుల వివరాలన్నింటినీ ఈడీకి సమర్పించామని వెల్లడించారు. తమ కుటుంబం సంపాదించిన ప్రతి రూపాయీ కష్టార్జితమే తప్ప అక్రమంగా సంపాదించలేదని, ఏపీ సిట్ కక్షపూరితంగా తమపై కేసులు నమోదు చేసిందని ఆరోపించారు. అయితే ఆ కేసులను న్యాయపరంగానే ఎదుర్కొంటామని చెప్పారు. ముడుపుల సొమ్ముతో ఆస్తులు కొనుగోలు చేశారంటూ ఆరోపణల్లో నిజం లేదన్నారు. ఈ కేసులపై న్యాయ స్థానంలో పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు.

అవాంతరాలపై ముందస్తు సమాచారం అవసరం

- ఇంజనీరింగ్ అధికారులకు సీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి ఆదేశాలు



అమరావతి, ఆంధ్రప్రభ : విద్యుత్ సరఫరాలో సాంకేతిక కారణాలతో ఏదైనా అవాంతరాలు ఏర్పడితే ఆ సమాచారాన్ని వినియోగదారులకు ముందస్తుగా తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సీపీడీసీ ఎల్ కేంద్ర కార్యాలయంలో ఆయన డిస్కం పరిధిలోని అన్ని సర్కిల్స్ సూపరింటెండెంట్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (ఆపరేషన్స్)తో వర్చువల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ అంతరాయాలకు సంబంధించి ముందుగానే ప్రజలకు సమాచారం అందించాలని సూచించారు. మరింత సౌకర్యవంత మైన సేవలు అందించే టోల్ ఫ్రీ నెంబర్ 1912, వాట్సాప్ నెంబర్ 8330911912ను ప్రజలకు విస్తృతం గా చేరువ చేయాలని ఆదేశించారు. ప్రతి వినియోగ దారునికి అందుబాటులో ఉండే విధంగా తమ పరిధిలోని అసిస్టెంట్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ల ఫోన్ నంబర్లు ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సర్కిల్ పరిధిలో కాల్ సెంటర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

గతంలో ఎన్టీఆర్, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో జరిగిన విద్యుత్ అంతరాయాలు, అలాగే కొన్ని ప్రాం తాల్లో వీచిన గాలులు, వర్షాల కారణంగా ఏర్పడిన నష్టాలు, స్థంబాలు కూలిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తిన వెంటనే విద్యుత్ పునరుద్ధరణ చర్యలు చేపట్టి, వీలైనంత త్వరగా సరఫరా పునరుద్ధరించాలన్నారు. నిర్మాణంలో ఉన్న సబ్ స్టేషన్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు, సీజీఎం తదితరులు పాల్గొన్నారు.

తాండూరు ఎమ్మెల్యేకు సైబర్ వల..!

తాండూరు, ఆంధ్రప్రభ: సైబర్ నేరగాళ్లు ఓ ఎమ్మెల్యేకి ట్రాప్ చేసేందుకు యత్నించారు. తాను ఆర్థిక శాఖ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ అంటూ కాల్ చేశారు. దీంతో అప్రమత్తమైన ఎమ్మెల్యే సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ఓ వ్యక్తి ఫోన్ చేసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పరిచయం చేసుకున్నాడు. ఆర్థిక శాఖ కార్యాలయం నుంచి దిలీప్ కుమార్ అని చెబుతూ ఫోన్‌లో మాట్లాడారు. ఈ ఫోన్ కాల్‌పై అనుమానాలు రావడంతో ఎమ్మెల్యే వెంటనే అప్రమత్తమయ్యారు. తనకు వచ్చిన ఫోన్ కాల్ మోసం చేయడానికే వచ్చిందని ధ్రువీకరించుకున్నారు. అనంతరం వికారాబాద్ సైబర్ క్రైమ్ పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులను లక్ష్యంగా చేసుకుని నకిలీ పేర్లతో ఫోన్ కాల్స్ చేసి మోసాలకు పాల్పడే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ విషయంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రూ.60 లక్షల బీమాసొమ్ము కోసం

భర్తను మట్టుపెట్టిన భార్య

- ప్రియుని సహాయంతో సుపారీ
- మృతుని తల్లి ఫిర్యాదుతో వెలుగులోకి..

మంచిర్యాలసిటీ,ఆంధ్రప్రభ: తనకు గల అక్రమ సంబంధం తెలుసుకున్న భర్తకు రూ.60 లక్షల బీమా చేయించి, సుపారీ ఇచ్చి హత్య చేయించిన ఘటన మంచిర్యాల రూరల్ పరిధిలో హాజీపూర్ మండలం గుడిపేట్లో ఈ నెల 22న జరిగింది. దీన్ని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించిన ప్ప టికీ.. మృతుని తల్లి చేసిన ఫిర్యాదుతో ఈ దారుణం బయట పడింది. మంగళవారం మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్ మీడియాకు తెలిపిన కథనం ప్రకారం.. గుడిపేట్ గ్రామానికి చెందిన సాయిని కుమార్ భార్య భారతికి అదే గ్రామానికి చెందిన లగిశెట్టి సురేందర్‌తో అక్రమ సంబంధం ఉంది. దీంతో తరచూ భార్యాభర్తల మధ్య గొడవలు జరిగేవి. ఈ నేపథ్యంలో రామ్ మల్లేష్ వద్ద కుమార్ తీసుకున్న అప్పు రూ.60 వేలు చెల్లించకపోవడంతో మల్లేష్ చంపుతానని బెదిరించాడు. దీంతో ఎలాగైనా భర్తను అడ్డు తొలగించు కోవాలని భావించిన భార్య భారతి తన ప్రియునితో కలిసి హత్యకు పథకం రూపొందించారు. భర్త కుమార్‌పై రూ.60 లక్షల మేరకు బీమా చేయించారు. ఈ నెల 22న కుమార్‌ను భార్య, ఆమె ప్రియుడు తదితరులు కలిసి నిర్జన ప్రదేశానికి తీసుకుపోయారు. అక్కడ కుమార్‌ను సుత్తితో కొట్టి హత్య చేసిన తరువాత హోండా బైక్‌తోపాటు మృతదేహాన్ని రోడ్డుపై వేసి పరారయ్యారు. ఈ మృతిపై తల్లి సాయిని లక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏసిపి ప్రకాష్ ఆధ్వర్యంలోని దర్యాప్తు బృందం హత్యోదంతాన్ని కనుగొంది. హత్యకు వాడిన ఆయుధాలను మీడియా ముందు ప్రదర్శించారు. దర్యాప్తు బృందం సభ్యులు సీఐ రవీందర్,ఎస్ఐ కిరణ్‌కుమార్, కానిస్టేబుళ్లు సదానందం, గంగాధర్, చంద్రశేఖర్‌లను డీసీపీ భాస్కర్ అభినందించారు.

వరల్డ్ ఫుడ్ ఇండియా ప్రాంతీయ సమ్మిట్

- విశాఖ వేదికగా జూలై 9 నుంచి రెండు రోజులు నిర్వహణ
- ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులు మీదుగా ప్రారంభం
- ప్రాథమిక సమీక్ష నిర్వహించిన జెసి గొబ్బిళ్ల విద్యాధరి

విశాఖపట్నం, ఆంధ్రప్రభ బ్యూరో : విశాఖ వేదికగా మరో ప్రాంతీయ సమ్మిట్ నిర్వహణకు రంగం సిద్ధం చేస్తున్నారు. జూలై 9, 10 తేదీల్లో ప్రతిష్టాత్మకమైన వరల్డ్ ఫుడ్ ఇండియా పేరుతో దక్షిణాది రాష్ట్రాలతో కూడిన ప్రాంతీయ సమ్మిట్‌ను నిర్వహించనున్నారు. ఆంధ్రాయూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరగనున్న ఈ సదస్సులో ఆహార ప్రాసెసింగ్, ఫుడ్ టెక్నాలజీ, ఎగుమతులు, పెట్టుబడుల రంగాలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారు. ఈ సమ్మిట్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆతిథ్యం ఇవ్వనుండగా ఫిక్కీ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించనుంది. అండమాన్‌ని కోబార్, పాండిచ్చేరి సహా ఏపి, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక తదితర రాష్ట్రాలు భాగస్వాములు కానున్నాయి.

ఈ సమ్మిట్ ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడుల ఆకర్షణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన ప్రదర్శన, పరిశ్రమల మధ్య భాగస్వామ్యాలు, ఎగుమతుల అవకాశాల విస్తరణకు వేదికకల్పించనున్నారు. రాష్ట్రంలోని ఆహార ప్రాసెసింగ్ రంగ అభివృద్ధి, రైతులకు విలువ ఆధారిత అవకాశాల సృష్టి, స్టార్టప్‌లకు ప్రోత్సాహం కల్పించడం ప్రధాన లక్ష్యంగా నిర్వా హకులు పేర్కొన్నారు. ఆయా రాష్ట్రాలకు చెందిన వ్యాపార సంస్థలు, ఫుడ్ ప్రాసె సింగ్ యూనిట్లు అత్యున్నత ప్రమాణా లతో కూడిన ప్రదర్శనలు ఏర్పాటు చేస్తాయని చెప్పారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, పరిశ్రమల ప్రము ఖులు, పెట్టుబడిదారులు, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొని ఆహార రంగ భవిష్యత్ దిశపై చర్చించనున్నారు. విశాఖలో రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సంబంధిత శాఖకు చెందిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, దక్షిణాది రాష్ట్రాలకు చెందిన మంత్రులతో కలిసి ప్రారంభిస్తారని ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికారులు తెలిపారు.

విశాఖలో జేసీ ఆధ్వర్యంలో ప్రాథమిక సమీక్ష

సమ్మిట్‌కు సంబంధించిన ఏర్పాట్లపై మంగళవారం విశాఖ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి ఆధ్వర్యంలో ప్రాథమికస్థాయి సమీక్ష నిర్వహించారు. ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈవో జి. శేఖర్ బాబు, జీఎం హనుమానాయక్, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి సురేందర్ సింగ్ తో పాటు, డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, ఫిక్కీ ప్రతినిధులు, వివిధ నోడల్ ఏజెన్సీల అధికారులు తదితరులు పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు. జిల్లా యంత్రాంగం, కేంద్ర, రాష్ట్ర ప్రతినిధుల సమన్వయంపై, ఇతర అంశాలపై వీరు మాట్లాడుకున్నారు. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ వరల్డ్ ఫుడ్ ఇండియా కార్యక్రమాన్ని అందరూ సమష్టి కృషితో విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

లోకంలో లేనివారిపై టీడీపీ దుష్ప్రచారం నీచరాజకీయమే

వైఎస్ షర్మిల ఆగ్రహం

అమరావతి, ఆంధ్రప్రభ : నాన్న వైఎస్సార్, తాత రాజారెడ్డి ఈ లోకంలో లేరని, సంజాయిషీ ఇచ్చుకోలేని వారిపై టీడీపీ చేస్తున్న దుష్ప్రచారం వారి రాజకీయ అక్కసును బయట పెట్టిందని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి అన్నారు. నిజంగా వారు అంత దుర్మార్గులే అయితే ఆనాడే తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు విచారణ జరపలేదు.. ఎందుకు శిక్షించలేదు.. మీకు చేతకాలేదా అని ప్రశ్నించింది. ఇప్పుడు కూడా కూటమి అధికారంలోకొచ్చి రెండేళ్లు అవుతుందని, చెప్పుకోదగ్గ విజయాలు లేకనే కదా ఈ గోలంతా.. సొంతగా ఎదిగే సత్తా లేక, పాలన వైఫల్యాన్ని కప్పిపుచ్చేందుకు.. దివంగతులను లాగి టీడీపీ నీచ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. పగబట్టి తప్పుడు ప్రచారం చేసినంత మాత్రాన మీరు ఉత్తములు అయిపోరు. ఆకాశం మీద ఉమ్మేస్తే అది తిరిగి ఎక్కడ పడుతుందో రెండేళ్లుగా అధ్వాన్న పాలన చేసే అపర మేధావులు తెలుసుకోవాలని విమర్శ చేశారు. వైఎస్ రాజారెడ్డి సీమలో జరిగిన అరాచకాలు ఎదురించి పేదల పక్షాన నిలబడ్డ వ్యక్తి అని, కడప ప్రజలకోసం 1973 లోనే 70 పడకల ఆసుపత్రిని నిర్మించి ఉచిత వైద్యం అందించిన వ్యక్తి రాజారెడ్డి అని పేద బిడ్డల ఉన్నత చదువుల కోసం డిగ్రీ కాలేజీని, పాల్ టెక్నిక్ కళాశాలను కట్టించి ఉచిత విద్యను అందించిన ఘనత ఆనాడు కడప జిల్లాలో ఆయనకే దక్కిందన్నారు. అవగాహన రాహిత్యంతో దివంగత నేత వైఎస్సార్‌ను నిందించాలని చూడటం ముఖ్యమంత్రి చంద్రబాబు టీంకు తగదని హితవు పలికారు.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

సిడిఎస్ బిల్డింగ్, ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణలు, ఎన్‌ఆర్ పేట, ఏలూరు, ఏలూరు జిల్లా
ఫోన్ నెం. 9014042853, ఇ-మెయిల్ ఐడి: seapmsidceluru@gmail.com

టెండరు ప్రకటన నెం.: 01/ఏపిఎంఎస్ఐడిసి/ఎస్ఇ-ఇఎల్ఆర్/పిఎ/2026-27 తేది:26-05-2026

ఇసివి మొత్తం **రూ. 37,76,897/-** తో "రంగరాయ మెడికల్ కాలేజ్, కాకినాడలో ప్రధాన కాలేజ్ క్యాంపస్‌లో ఫిజియాలజీ డిపార్ట్‌మెంట్‌కు మరమ్మతులు & పునరుద్ధరణ" పని కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా ఇ-టెండర్లు కోరబడినవి. తదుపరి వివరాలను వెబ్‌సైట్ http://www.tender.apeprocurement.gov.in వద్ద చూడగలరు.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, ఏపిఎంఎస్ఐడిసి సర్కిల్, ఏలూరు

Ro.No.5116PP/CL/Advt/1/1/2021-22, Dt: 26.05.2026

MANAPPURAM FINANCE LTD.

CIN : L65910KL1992PLC006623
Registered Office: W - 4/ 638A, Manappuram House,
P.O. Valapad, Thrissur - 680 567, Kerala, India

వేలం నోటీసు

ప్రజలకు సాధారణంగా మరియు తనఖాపెట్టినవాళ్ళకు ప్రత్యేకంగా ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఈ కింద తెలియజేయబడిన అకౌంట్‌లలో తాకట్టుపెట్టిన బంగారం ఆభరణాలకు 16.06.2026 న ఈ క్రింద ఇవ్వబడిన మా శాఖల యందు ఉదయం 10 గంటల నుంచి బహిరంగ వేలం నిర్వహించాలని ప్రతిపాదించడమైనది. రిజిస్టర్డు లేఖల ద్వారా కోరినప్పటికీ రుణం చెల్లించడంలో విఫలమైన కస్టమర్‌లకు చెందిన బంగారం ఆభరణాలను మేము వేలంవేస్తున్నాము. వేలంవేయని వస్తువులను మళ్ళీ నోటీసు ఇవ్వకుండానే మరొక తేదీన వేలం వేయడం జరుగుతుంది. వేదిక లేదా తేదీలో (ఏదైనా ఉంటే) మార్పులు ఉంటే మళ్ళీ నోటీసు ఇవ్వకుండానే వేలం కేంద్రంలో మరియు వెబ్‌సైట్‌లో ప్రదర్శించడం జరుగుతుంది.

తాకట్టుల జాబితా:

అమలాపురం, 0106400730011738, 0233, అంబాజీపేట, 0120110700033704, 0120110730008605, 9381, 9633, గొల్లపాలెం, 0135210700022717, 3478, 4012, 0135210730006554, 8000, 8128, 8504, 8789, కొత్తపేట, తూర్పు గోదావరి, 0120410700031544, 1654, 2053, 0120410730008317, 9833, 0060, 0061, 0870, మల్కిపురం, 0130800700034193, 4649, 5197, 5287, 5321, 0130800730005633, 6063, 6206, 6275, 6276, 6277, 6314, 6316, 6511, రావులపాలెం, 0113960700035950, 6378, 8604, 9742, 0526, 0603, 0113960730007282, 8415, 8531, 8789, 9367, రాజోలు, 0115050730009136, 9961, తాడిపక తూర్పు గోదావరి, 0134870700023692, 4002, తూర్పు గోదావరి, ఎపిఐఐసి-కాకినాడ, 0117260730019901, 1728, బానుగుడి సెంటర్, 0125630700025393, 5623, 5954, 6394, 6683, 6896, 7394, 7562, 7564, 7579, 0125630730016818, 6947, 4738, బానుగుడి జంక్షన్, 0113170730013640, దేవి చౌక్ సెంటర్- రాజమండ్రి, 0105350700057800, 8817, 0105350730009322, దేవిచౌక్, 0126250700026726, 7065, 8421, 9333, 9682, 0021, గాంధీపురం, రాజమండ్రి, 0122970700026712, 7478, 7777, 8565, 8750, 0122970730007493, 8940, గణేష్ చౌక్, నిడదవోలు, 0124940700034181, 7323, 7717, 8054, 8189, 8286, 0124940730021714, ఇన్నీసుపేట, రాజమండ్రి, 0134160700023759, 4587, 4606, 4679, 4686, 4820, 5228, 5649, 0134160730009527, జె.పి.రోడ్డు, రాజమండ్రి, 0101460700777106, 8496, 9269, 0101460730013137, 3322, జగ్గంపేట, తూర్పు గోదావరి, 0132150700038184, 1752, 1814, 2060, 2627, 2637, 3201, 3272, 3298, 3717, 4043, 4059, 4092, 4100, 0132150730017247, 7266, 7877, 8182, 8388, 9019, 9148, 9426, 9451, 0795, 0167, కరమానగరి, కాకినాడ, 0123870700025496, 5910, 5942, 0123870730013975, 6872, 7057, 7127, 7263, కత్తిపూడి బ్రాంచి, గోదావరి తూర్పు, 0135430700024602, 4951, 5011, 5501, 6226, 0135430730007658, 7668, కొంకపల్లి, ఎ.పి., 0120100700032873, 4543, 0120100730013798, 4331, కోరుకొండ రోడ్డు-రాజమండ్రి, 0116400700034763, 4784, 4923, 5220, 7133, 7449, 8343, 8406, 0116400730013275, 3306, 5699, 6981, 8268, మండపేట, 0103580700059483, 0780, 1396, 1658, 2295, 2315, 2468, 0103580730013686, నల్లజెర్ల, 0130790700032870, 2897, 2911, 7074, 0130790730019999, నిడదవోలు, 0102580700759700, 0203, 0215, పెద్దాపురం, 0115160700033879, 7621, 7625, 0115160730009917, 1760, 2032, పిఠాపురం, తూర్పు గోదావరి, 0123770730013724, రామారావుపేట, 0122930700024460, 5823, 6213, 7242, 7340, 7397, 0122930730017778, సూర్యారావుపేట, కాకినాడ, 0101430700742676, 2817, 3551, టెంపుల్ స్ట్రీట్, కాకినాడ, 0118480700023005, 3320, 3624, 0118480730012057, తాడితోట, 0109910700056699, 7978, 9633, 9944, 0017, 1052, 1093, 1325, 1326, 1872, 1893, 2065, 2105, 0109910730012749, తిలక్ రోడ్డు, కాకినాడ, 0129780700018762, తుని, 0115920700052224, 4108, 4723, 4922, 0115920730013342, 7271, ఉప్పాడ బస్టాండు, పిఠాపురం, 0129650700035306, 5682, 5888, 6169, 6255, 6272, 6277, 6326, వి.ఎల్.పురం, 0115930700061775, 4999, 5142, 6428, 6615, 0115930730013918, 5195, 5346, 6316, వలసపాకల, కాకినాడ, 0122560700028396, 0122560730013210, యానాం, 0123230700024638, 5576, ఏలేశ్వరం, 0121730700042321, 2322, 2463, 2493, 2515, 2789, 4197, 4220, 4461, 4605, 4824, 5076, 5277, 6304, 0121730730007278, 9635, హనుమాన్ జంక్షన్, 0102710700778779, 0776, 0980, 1206, 1406, 1532, 1640, 1959, 2190, 2285, 2409, 2487, 2885, 2992, 3235, 3291, 3301, 4125, 5884, 5892, 0102710730013402, 3977, రామచంద్రాపురం, 0103630730010284, 0103630780000088, పశ్చిమ గోదావరి, ఆకివీడు, పశ్చిమ గోదావరి, 0119530700032141, 2670, 3098, 3181, 3307, 3685, 3969, 4433, 4580, 0119530730008003, 8236, 8296, 8520, అత్తిలి, పశ్చిమ గోదావరి, 0131760700018569, 8778, 8949, 9512, 9534, 0131760730005323, భీమవరం జె.పి.రోడ్డు, 0109370700050904, 3609, 4105, 4226, 4548, 5217, 5234, 5951, 5966, 6118, 6119, 0109370730022208, 2614, 2615, 3979, భీమవరం పిపి రోడ్డు, 0109230700041086, 1524, 1996, 0109230730010578, దేవరపల్లి, పశ్చిమ గోదావరి, 0132060700045140, 6655, 6991, 7004, 7092, 7343, 0132060730018855, 1664, 2206, ఏలూరు, 0101440700740093, 0101440730009607, ఏలూరు ఆర్.ఆర్.పేట, 0112850700043794, 0112850730017126, గొల్లగూడెం, తాడేపల్లిగూడెం, 0124780700041598, 4329, 4450, 6455, 0124780730019599, 1538, 1822, 3248, 3363, జంగారెడ్డిగూడెం, 0112420700069490, 3263, 4028, 4048, 4150, 4337, 4562, 4836, 5054, 5203, 5292, 5316, 5343, 5498, 5512, 5565, 5631, 5639, 6029, 6070, 6187, 6214, 6399, 6413, 6485, 7124, 7153, 7271, 7514, 7583, 0112420730019079, 2999, 3224, 3254, 3613, 3665, 3898, 4375, 4379, 4830, 5258, 5504, 5729, 5911, 6215, పేటపాలకొల్లు, 0131550700018480, 8489, 8499, 8517, 8578, 8580, 8614, 8736, 8773, 9638, 0131550730009554, నర్సాపురం, 0113810700021848, 2011, 2095, పాలకొల్లు, 0113090700037600, 7696, 9217, 9689, 0309, సనివారి పేట, 0134040730007157, 7827, 7850, 7922, 9346, స్టీమర్ రోడ్డు, నరసాపురం, 0133800700013393, 4152, 0133800730008802, సండే మార్కెట్, భీమవరం, 0123430700028565, 9182, 9285, 9342, 9362, 9418, 9453, 9634, 0313, 0123430730012057, 2831, 2870, 2925, 3401, తాడేపల్లిగూడెం, 0102560700759818, 0894, 0898, 1319, 1915, 1979, 2010, 2178, 0102560730018909, 9051, 9404, 0159, తణుకు, 0106350700068055, 8427, 2507, 2555, 3066, 4190, 4513, 4676, 5453, 5489, 5553, 0106350730019911, 2246, 2284, టైటస్ నగర్, ఏలూరు, 0133020700039951, 0031, 1095, 1158, 2869, 3021, 0133020730015334, 5337, 5955, 6685, 6933, 6971, వీరవాసరం-పశ్చిమ గోదావరి, 0133970700022829, 2864, 3484, 3611, 3710, 3970, 0133970730006840, 7325, 7707, వేల్పూరు రోడ్డు, తణుకు, 0122730700034952, 5590, 0122730730012631, 2937, 4164,

పై వేలంలో పాల్గొనడానికి ఇష్టపడే వ్యక్తులు ఈ క్రింది వాటికి కట్టుబడి ఉండాలి: ఆసక్తి గల బిడ్డర్లు వేలం జరిగిన రోజున EFT/RTGS ద్వారా EMD (విఫలమైన బిడ్డర్లకు తిరిగి చెల్లించబడుతుంది)గా రూ. 10,000/సమర్పించాలి. బిడ్డర్లు త్పునిసరిగా చెల్లుబాటు అయ్యేఐతీ కార్డు/పాన్ కార్డును తీసుకురావాలి. మరిన్ని విమాలకు 9072607147నంబర్‌ను సంప్రదించండి

అధీకృత అధికారి
మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున